విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.27-11-2020న శుక్రవారం

ఉదయం గం.11-30 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము

1/80- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో మూడు మెటర్నిటీ హోములు కలవు. సదరు హాస్పిటల్స్ 1) రాజీవ్ నగర్ 2) కృష్ణలంక మరియు 3) రామరాజ్యనగర్ నందు కలవు. సదరు మెటర్నిటీ హోముల యందు గర్భిణీలకు డెలివరీలు, వైద్యము మున్నగు సేవలు విజయవాడ నగరపాలక సంస్థ తరపున ఉచితముగా అందించబడును.

రాజీవ్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మరియు కృష్ణలంక కొడాలి పున్నయ్య మెటర్నిటీ సెంటర్ నందు పని చేయుచున్న యం.బి.బి.ఎస్. డాక్టర్లు తమ కాంట్రాక్టు డాక్టర్ల పోస్టులను విరమించుకొని (రిజైన్) వెళ్ళిపోవుట జరిగినది. సదరు రెండు హాస్పిటల్స్ యందు డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నవి.

ప్రస్తుతము ఆయుర్వేదిక్ డాక్టర్లకు ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారము నెలకు రూ.27,000/-లు వేతనము చెల్లించడము జరుగుచున్నది. సదరు రూ.27,000/-లు వేతనమునకు యం.బి.బి.ఎస్. డాక్టర్లు ఎవ్వరూ రావటంలేదు కనుక, ప్రిన్సిపల్ సెక్రటరీ హెల్త్ మెడికల్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్టుమెంటు ఆంధ్రప్రదేశ్ వారు జారీ చేసిన ఉత్తర్వులు G.O.Ms.No.227, Dt.16-03-2018 ప్రకారము నెలకు రూ.53,495/- చొప్పున చెల్లించుటకు మరియు పత్రికా ప్రకటనను ఇచ్చి పరీక్ష మరియు ఇంటర్వ్యూ నిర్వహించి యం.బి.బి.ఎస్. డాక్టర్లను ఇద్దరిని నియమించుటకు కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F1-108905/2020)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు

జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,

,, కమీషనరు గారి టేబుల్ నకు,

,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ.
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**టు:**
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్,
కృష్ణా.

తేది.27-11-2020

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.27-11-2020 శుక్రవారం ఉదయం గం.11-30 ని.లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
నకలు: కమీషనరు గారి టేబుల్ నకు.

ది.27-11-2020 శుక్రవారం ఉదయం గం.11-30 ని.లకు జరిగిన
కౌన్సిల్ వారి సమావేశపు తీర్మానము

| | |
|---|---|
| 1/80 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.